


www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 29, నవంబర్ 2024 పేజీలు: 04

## వనపర్తిలో రేవంత్ మిత్ర మండలి పేరిట

# వసూళ్ల దందా?



- పదవులు ఇప్పిస్తా.. బదిలీలు చేయిస్తానంటూ అందిన కాడికి దోపిడీ
- ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఆపద మొక్కుల పేరిట మద్యం, మాంసాలతో దావత్‌లు..
- నిత్యం మద్యం, మాంసపు విందులతో సిట్టింగులు
- వనపర్తిలో మిత్రమండలి పేరిట పేట్రేగిపోతున్న తాగుబోతు దళారి

నేటి ఫోకస్‌న్యూస్, (వనపర్తి ప్రతినిధి జి.శ్రీనివాస్‌యాదవ్ జగత్‌పల్లి)-నవంబర్ 28:

వనపర్తిలో చదువుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కుటుంబ సభ్యులకు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమాభిమానాలు నెలకొన్నాయి. ప్రాంతంతోపాటు ఇక్కడి ప్రజలన్నా వారితో కలిసి చదువుకున్న మిత్రులన్నా మిగతా 2లో..

## రైతులకు అండగా ప్రభుత్వం

- బోనస్ డబ్బుల జమ.. మాటేడులో రైతుల సంబరాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది



తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 28:

మండలంలోని మాటేడు గ్రామంలో పిఏసిఎస్ ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి నియోజకవర్గం స్థానిక శాసన సభ్యురాలు యశస్విని మిగతా 2లో..



## జనవరిలో నోటిఫికేషన్

### ఫిబ్రవరిలో తెలంగాణ పంచాయతీ ఎన్నికలు




హైదరాబాద్ బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 28:

మరో నెలన్నర రోజుల్లో.. స్థానిక సంస్థల సమరంతో తెలంగాణ వేడెక్కే అవకాశం కనిపిస్తోంది. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సంబంధించి ప్రభుత్వం కసరత్తులు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా.. ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేతతో పాటు రిజర్వేషన్లలో మార్పులు చేర్పులపై వేగం పెంచినట్లు మిగతా 2లో..

## వనపర్తిలో రేవంత్ మిత్ర మండలి పేరిట

# వసూళ్ల దందా..?



(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటికీ తమ కుటుంబ సభ్యుల వలె అమితమైన గౌరవం ఇస్తారు. వారి ప్రేమ అభిమానాలను ఆసరాగా చేసుకున్న ఓ తాగుబోతు దళారి తాను వారికి చిన్నప్పటి నుంచి కుటుంబ సభ్యుడి వలె శ్రేయోభిలాషి నంటూ రేవంత్ మిత్రమండలి పేరుతో భారీ దందాకు తెరలేపాడు. ఇంట్లో నిత్యావసర సరుకులు మొదలుకొని విలాసవంతమైన జీవన సౌకర్యాలు పొందేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుల నుండి మొదలుకొని అధికారులు, అనధికారులు వివిధ వర్గాల రాజకీయ ప్రతినిధులు, వ్యాపారవేత్తలకు వలవేస్తూ వసూళ్ల పర్వానికి తెర లేపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వారి సోదరులకు వనపర్తి అతి దగ్గర వ్యక్తులు ఎవరూ లేరని ఆయన సోదరుడు తిరుపతిరెడ్డికి తాను ఏది చెబితే అది వింటాడని నమ్మబలకడం ఆ దళారి దినచర్యలో భాగం. రేవంత్ రెడ్డితో పాటు వారి సోదరుడు తిరుపతిరెడ్డి దగ్గరికి ఏదైనా పని మీద వెళ్లాలంటే తన అనుమతి లేనిదే అక్కడ అపాయిం ట్మెంట్ దొరకదు అంటూ బ్లాక్ మెయిల్ చేస్తూ టోల్ టాక్సీ చెల్లిస్తేనే అపాయింట్మెంట్ దొరుకుతుందంటూ బహిరంగంగానే చెప్పుకోవడం ఆయన నైజం. ఎలాంటి కాయ కష్టం చేయకపోయినా ఖరీదైన జీవితానికి అలవాటు పడి ప్రభుత్వ పరంగా పదవుల పరంగా అవసరం ఉన్న వారిని బుట్టలో వేసుకొని వారితో మద్యం, మాంసపు విందులకు సిట్టింగులు ఏర్పాటు చేయించుకుని దావత్ ముగిసిన తర్వాత తాను సీఎంతో మాట్లాడానని ధృవీకరించుకోలేని అవకాశం కల్పిస్తూ నమ్మబలడం అలవాటుగా చేసుకున్నాడు. కాంగ్రెస్ పార్టీలో ఎవరికి ఏ పదవులు కావాలన్నా తాను చక్కబెట్టగలనని నమ్మిస్తాడు. అధికారులు బదిలీల కోసం పరితపించే వాళ్లు ఈ మాయగాడి ఉచ్చులో చిక్కుకొని విలవిలలాడు తున్నారు. అనధికారికంగా మిత్రమండలి వలలో చిక్కుకున్న ఎందరో బడా చోటా రాజకీయ నేతలు విషయం బయటికి చెప్పలేక మింగలేక లోలోపల కుమిలిపోతున్నారు.

### ఇంటిలిజెన్స్ ద్వారా ముఖ్యమంత్రికి ఫిర్యాదులు..?

రేవంత్ మిత్రమండలి పేరుతో వసూళ్ల దందాకు తెగబడిన అంశం సీఎంఓ కార్యాలయానికి అందినట్లు వనపర్తిలో బహిరంగంగానే చర్చ జరుగుతోంది. ఇంటెలిజెన్సీ విచారణలో కూడా మిత్రమండలి పేరుతో దందాలు, వసూళ్లు చేస్తున్నది నిజమేనని తేలడంతో వసూళ్ల రాజా పక్కన నిజమైన సీఎం మిత్రమండలి సభ్యులు దూరమైనప్పటికీ వసూళ్ల రాజా ఇదే అదనుగా భావించి తనకు అడ్డే లేదని పేట్రేగిపోతుండడంతో బాధితుల ఆర్తనాదాలు వర్ణణీతంగా మారాయి. మాజీ మంత్రుల నుండి ప్రస్తుత చోటా మోటా నాయకుల వరకు సీఎం పేరుతో అలవోకగా బుట్టలో వేసుకోవడం ఇతగాడికి వెన్నలో పెట్టిన విద్య. తనతో సీఎం రాత్రి పొద్దు పోయాక ఫోన్ లో మాట్లాడడంటూ చెబితే వారు ధ్రువీకరించలేరు కాబట్టి తనకు గతంలో ఉన్న పలుకుబడిని పెట్టుబడిగా పెట్టి అంతకుమించిన పరిచయాలు ఉన్నట్లుగా ప్రస్తుతం పెడదారిని వదలడం లేదు.

### మాయగాడి ఉదాహరణలు మచ్చుకు కొన్ని..!

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తే భూమి మీద ఎన్ని దేవతలు ఉంటే అన్ని దేవతలకు, మరెన్నో దర్గాలకు మొక్కులు చెల్లించుకుంటామంటూ ఆపద మొక్కుల పేరిట దాతల సాయంతో ఇంట్లో కిరాణా సరుకుల నుంచి ఖరీదైన మద్యం బాటిల్స్ వరకు లక్షలాది రూపాయలు వసూలు చేసి దావతులు చేయడంతో పాటు విలువైన మద్యం సీసాలను ఇంటికి తరలించాడు. వనపర్తి పట్టణానికి చెందిన ఓ కాంగ్రెస్ సీనియర్ నేతకు డిసిసి పదవి ఇప్పిస్తానని అప్పట్లో ఏడాది కాలంగా ఇంట్లోకి ఖీమా, మటన్, నాటు కోళ్లు, చేపలు, మద్యం సీసాలు వంటివి ఎన్నో తెప్పించుకొని లక్షలు ఖర్చు చేయించి ఆయన ఆశలకు గండి కొట్టాడు. ఏడాది క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఓట్లు వేయిస్తానని ఓ ప్రధాన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గర 10 లక్షలు కొట్టేసి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అరకొర మద్యం, మాంసపు విందులు ఇచ్చి పెద్ద ఎత్తున డబ్బులు దండుకున్నట్లు తెలిసింది. ఓ పక్క చిన్నారెడ్డి వైపున ఉన్నట్టే ఉండి అతడితో డబ్బులు రావన్న దురాశతో ఎమ్మెల్యే మెగా రెడ్డికి టికెట్ ఇప్పిస్తానని నమ్మ బలుకుతూ ద్వంద్వ వైఖరి అవలంబించాడు. ప్రస్తుతం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు బి ఫామ్ లు ఇప్పిస్తానంటూ మభ్యపెట్టడం షురూ చేశాడు. నామినేటెడ్ పదవులు కూడా ఇప్పిస్తానని మరికొందరికి ఆశ చూపుతూ నిత్యం హైదరాబాద్, వనపర్తికి విహరిస్తూ విలాసవంతమైన జీవితాన్ని ఆరంభించాడు. హైదరాబాదులో ఇన్స్పెక్టర్లు మొదలుకొని ఏసీపిలు, డీసీపీలు ప్రతినిత్యం తనతో ఫోన్ లో మాట్లాడుతుంటారని, తాను హైదరాబాదులో ఉంటే బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ లకు రమ్మని ఆహ్వానిస్తారంటూ ఇతరులకు చెప్పి నమ్మబలుకుతాడు. తాము చెప్పింది చేస్తారని భూవివాదాలు ఉన్నా కూడా పరిష్కరిస్తానంటూ పలువురిని బుట్టలో వేసుకుంటూ ఖరీదైన హోటల్లో దిగుతూ విదేశీ మద్యం సేవిస్తూ విలాసాలు చేయడం పరిపాటిగా మారింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడికి చెందిన ఓ చిన్నపాటి గెస్ట్ హౌస్ ను వేదికగా చేసుకొని సాయంత్రం ఏడు గంటల నుంచి నాటు కోళ్లు, తలకాయ కూర, ఖరీదైన మద్యం సేవిస్తూ రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డి పేర్లను అరిగిపోయిన రికార్డుల వలె మాటిమాటికి నామస్మరణ చేస్తూ ప్రతినిత్యం కొత్త కొత్త వారిని నమ్మిస్తూ పబ్బం గడుపుతున్నాడు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ నేతకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తామని అతని చేత కోటి రూపాయలు వసూలు చేసినట్లు తెలిసింది. అయినా కూడా అతడికి ఎమ్మెల్యే టికెట్ రాకపోగా వచ్చే నామినేటెడ్ పోస్టుల్లో మంచి పోస్టు ఇప్పిస్తామంటూ నమ్మబలుకుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలకు విస్తరించి పలువురిని బుట్టలో వేసుకొని భూమి పంచాయతీలు పరిష్కరిస్తానంటూ చేస్తున్న పైరవీలపై వాస్తవిక కథనంతో త్వరలో మరో శీర్షిక వెలువడనుంది.

# జనవరిలో నోటిఫికేషన్..

(మొదటి పేజీ తరువాయి..)

సమాచారం. మొత్తం మూడు ఫేజ్‌లలో పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇదివరకే ప్రకటించింది. అయితే తాజా సమాచారం ప్రకారం.. జనవరి 14వ తేదీన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానిదే తుది నిర్ణయమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లు ఉంటాయని.. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇదివరకే ప్రకటించింది. అలాగే.. శాసనసభ ఎన్నికల జాబితాల ఆధారంగా వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను రూపొందించింది.



# రైతులకు అండగా ప్రభుత్వం..



(మొదటి పేజీ తరువాయి..)

ఒడ్డి చిత్రపటాలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కల్వకోలను సురేందర్ రాజు, మాటేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లమాస మహేష్‌లు రైతులతో,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంతోష్ నిరంజన్ రెడ్డి సురేందర్ రాజు,మహంకాళి దేవేందర్ స్థానిక రైతులతో సంయుక్తంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిని నెరవేర్చుకుంటూ ఉన్నారని అందులో భాగంగానే రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్న వడ్లకు క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ను ఇస్తున్నందున ముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలను చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆరోపిస్తూ రైతు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పల్లం నరసింహారెడ్డి, లెగల అమృత రెడ్డి, కల్వకొలను దినేష్ రాజు, మహంకాళి కరుణాకర్, మహంకాళి దేవేందర్, నాగరాజు, సునీల్ వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలి

### -జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వసతి గృహాలలో ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు.గురువారం ఉదయం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలుర వసతి గృహాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి వసతి గృహ సంక్షేమ అధికారి, ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించేల చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం కూరగాయలు ఇతర సరుకుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని





భోజనానికి ముందు తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు త్రాగడానికి వంట చేయడానికి ఫిల్టర్ నీటిని మాత్రమే ఉపయోగించాలని వంటగది ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని వాటిలో ఆహార కమిటీ సభ్యులు సంతకాలు ఉండాలని ఆదేశించారు. రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఆహార నాణ్యత బాధ్యతా వసతి గృహ సంక్షేమ అధికారులదే అని తేడ వస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు శ్రీమతి ఎం. జీవిత, ఏస్. రమేష్ గౌడ్ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆహార భద్రతా కమిటీ సభ్యులు తరచూ తనిఖీలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, హాస్టల్స్ సహా బయట హొటల్స్ లోను ఆహారంలో నాణ్యత ప్రమానాలు పాటిస్తున్నారా లేదా అనే విషయంలో జిల్లా ఆహార భద్రత కమిటీ సభ్యులు ముమ్మర తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆహార భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతివారం జిల్లాలో 4-5 ఇన్స్పెక్షన్స్ (తనిఖీలు) చేయాలని సూచించారు. ఎక్కడైనా ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కనిపిస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. వసతి గృహాల్లో బియ్యంలో నాణ్యత ఉందా లేదా చెక్ చేయాలని, బియ్యం లో పురుగులు ఏమైనా ఉంటే వెంటనే ఆహార భద్రత కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. వసతి గృహాల్లో స్టోర్ చేసిన ఆహార పదార్థాలు బాగున్నాయా లేదా, ఎక్స్పైరీ డేట్ కలిగి ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. కేవలం కాలేజీలు, స్కూల్స్ మాత్రమే కాకుండా బయట హొటల్లోనూ ఆహార నాణ్యతను చెక్ చేయాలన్నారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో యాదయ్య, డిఎంహెచ్ఓ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాల ధరించిన ఆర్టీసీ డ్రైవర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు

### తొర్రూర్ డిపో కార్యాలయం ఎదుట అయ్యప్పస్వాముల ఆందోళన

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28



పట్టణ కేంద్రం లోని ఆర్టీసీ డిపోలో డ్యూటీకి వచ్చే డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఆ సమయంలో అయ్యప్పమాల ధరించిన ఆర్టీసీ డ్రైవర్ నాగరాజు కూడా అక్కడే ఉన్నారు. సాధారణంగా అయ్యప్పమాల ధరించివారు చాలా పవిత్రంగా ఉంటారు.ఒకేపూట భోజనం చేయడంతో పాటూ తెల్లవారుజామునే స్నానం చేసి చాలా నిష్టగా ఉంటారు. అలాంటి వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం అవసరమే లేదు. కానీ క్యూలో నిలుచున్న నాగరాజుకు కూడా అధికారులు టెస్ట్ చేశారు. తాను మాలలో ఉన్నానని మత్తు పధార్థాలు అస్సలు తీసుకోనని చెప్పినా అధికారులు పట్టించుకోలేదు. కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయించుకోవాల్సిందేనని అందరికీ ఒకే రూల్ ఉంటుందని చెప్పారు. ఎంత చెప్పినా వినకుండా టెస్ట్ చేయడంతో అక్కడ ఉన్నవాళ్లు దీనిని వీడియో తీశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయ్యప్పమాల ధరించిన వ్యక్తికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయడం ఏంటని మండిపడుతున్నారు. మరోవైపు ఈ ఇష్యూపై అయ్యప్ప స్వామి భక్తి మండలి సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మండలి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నాకు స్వాములు ధర్నాకు దిగారు. డిపో మేనేజర్ వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. అయ్యప్పలకు వెంటనే క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. ఘటనాస్థలానికి పోలీసులు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. డిపో మేనేజర్ వచ్చి క్షమాపణ చెప్పడంతో స్వాములు వెనక్కి తగ్గారు. మరోసారి ఇలాంటి తప్పు జరగకుండా చూసుకుంటామని స్వాములకు హామీ ఇవ్వడంతో స్వాముల ఆందోళన సద్దుమణిగింది.

## మదనాపూర్ గురుకుల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### -అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ దృష్టి సారించాలి

### -బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మదనాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం మదనాపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ ప్రిన్సిపల్, విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ మధ్యనే డైట్, కాస్మొటిక్ ఛార్జీలు 40% పెంచిందన్నారు. ఓ వైపు ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే... కొంత మంది అధికారుల



నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వారంలో ఒకరోజు గురుకుల,సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే నిద్రించే కార్యక్రమం చేపడితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు,అంజన్న యాదవ్, గంధం నాగరాజు, శివ నాయక్, రాఘవేందర్ గౌడ్, గాలిగల్ల సాయిబాబ, శివశంకర్, గౌతమ్ శంకర్,శ్రీనివాస్ గౌడ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీ నందు ఉద్యోగ అవకాశాలు

మహబూబాబాద్,(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28



జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీ నందు "ఫీల్డ్ స్టాఫ్, మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్ " గా మహబూబాబాద్ జిల్లా పరిధిలో పనిచేయటకు ఇంటర్ ఆ పైన విద్యార్హతతో ద్విచక్ర వాహనంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉండి ఆసక్తి కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేదీ. 30.11.2024 రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 30.11.2024 న ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయంలో రూమ్ నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్,ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు,పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్,విద్యార్హత కాపీలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## దీక్ష దివాస్ ను విజయవంతం చేయండి

### -బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తమ అధినేత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సారధ్యంలో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు నాగవరం శివారులోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే కార్య క్రమానికి




తెలంగాణ అభిమానులు, ఉద్యమ కారులు, బిఆర్ ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆనాటి 2009 నవంబర్ 29 తెలంగాణ సాధించడానికి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని, దీక్షలను గుర్తు చేసుకుందా మని తెలిపారు. అనంతరం అమరవీరులను స్మరిస్తూ అమరవీరు రస్తుపాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లికి పూలమాలతో ఆనాటి ఉద్యమస్ఫూర్తులను పూర్తి చేసుకొని దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం 29, నవంబర్ 2024

# రైతు సదస్సు స్టాల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రైతు సదస్సులో ఎమ్మెల్యే మెగా రెడ్డి గురువారం స్టాల్స్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రైతు సదస్సులో పలు కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ల ద్వారా అన్నదాతలకు, మహిళా సంఘం సభ్యులకు, నిరుద్యోగ యువతకు, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలనుకునే వారికి తగిన ప్రోత్సాహకం అందిస్తారని ఆసక్తి గలవారు స్టాల్స్ ను సందర్శించి వారి వారి వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అధికారులు, వివిధ కంపెనీల యాజమాన్యం, బ్యాంకుల అధికారులు, ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు పెద్దమందడి విద్యార్థులు

### -పిఈటి మన్యం యాదవ్

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని పిఈటి మన్యం యాదవ్ తెలిపారు. ఈనెల 6న గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 14 బాల, బాలికల సెలక్షన్లలో పాల్గొని పెద్దమందడి ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఆర్. రేవతి, ఆర్. అంజలి, 9వ తరగతి చదువుతున్న శివ శంకర్ ఎంపికయ్యారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు నవంబర్ 29,30, డిసెంబర్ 1వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పిఈటి మన్యం యాదవ్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు .

## జిల్లాలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

**మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్.28**

గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ లోని గిరిజన భవన్ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథి గా పాల్గొని జిల్లా స్థానిక,రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మ చారి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ ఆలేఖ్య పంజాల చైర్పసన్ తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆద్వర్యంలోని బృందం ప్రభుత్వ వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సి.పి.ఓ సుబ్బారావు, డిడి ట్రైబల్ వెల్ఫెర్ అధికారి సైదులు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బి.సి.డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మునిసిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా అధికారి విజయ, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్. జి.ఓ అధ్యక్షులు రఫీక్, టి.ఎన్. జి.ఓ అధ్యక్షులు వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28**



సంఘసంస్కర్తగా, సామాజిక శాస్త్రవేత్తగా సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి రచయిత మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలయ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ సంఘసంస్కర్త, కుల నిర్మూలన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, జ్యోతిరావు పూలే వ్యవస్థాపక అధ్యక్షుడు గుండాల నరసయ్య, స్థానికులు ఈశ్వరయ్య, అక్కిరెడ్డి వెంకటరెడ్డి, మహేందర్, సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజా పాలన అంటే ఇదేనా..!

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఎందుకు స్పందన లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిలి అన్నారు. గురువారం తొర్రూర్ స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు మొట్టికాయలు వేసిన ప్రభుత్వ తీరు మారకపోవడం సరికాదని అన్నారు. నారాయణపేట జిల్లా మాగనూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై హాస్పటల్ హాస్పటల్ చికిత్స పొందటం హైకోర్టు జోక్యంతో ప్రభుత్వం అధికారులు హడావుడి తప్ప నిర్దిష్ట చర్యలు లేవని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మార్గదర్శకాలను గాలికి వదిలి అధికారులు దొంగ నిద్రను నటిస్తూ భావి భారత పౌరులు అయిన విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడటం సిగ్గుచేటు అన్నారు. నంగునూరు హై స్కూల్ విద్యార్థులకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు చేయకుండా పిడిఎస్యు ఇతర ప్రజాసంఘాల నాయకు లను 20 మంది ని అర్ధరాత్రి పూట అక్రమంగా అరెస్టు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఏడవ గ్యారంటీని తుంగలో తొక్కటమేనని ఆయన అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నేటి ప్రభుత్వం కొనసాగిస్తుందని దీనిపై ప్రజలు తిరగబాటు తప్పదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు జక్కుల యాకయ్య టి యు సి ఐ నాయకులు శ్రీరాం పుల్లయ్య రైతు సంఘం నాయకులు ఎస్ వెంకన్న పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28**



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింగరావు లు అన్నారు.

గురువారం మండలంలోని వెలికట్ట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి తహసీల్దార్, ఎంపీడీఓ లు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, ఏ రోజు ఏమి వండుతారో ప్రదర్శనకు ఉంచాలని హెచ్ఎం ఉమాదేవి కి సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ లు మాట్లాడుతూ....

ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న బియ్యం వల్లే అన్న ముద్దగా మారుతుందని,పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఉమాదేవి, శ్రీనుబాబు , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాపరిషత్ ఆఫీస్‌లో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏఈ

### బిల్లు ఫైల్ క్లియరెన్స్ కోసం ఐదు వేల రూపాయలు లంచం డిమాండ్

**వరంగల్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28**



జిల్లా పరిషత్ కార్యాలయంలో ఓ ప్రభుత్వ అధికారి ఏసీబీ ఆఫీసర్లకు పట్టుబడ్డాడు. ఏఈ కార్తీక్ రూ.5 వేల రూపాయలు లంచం తీ సు కుం టూ గురువారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాడెండ్ గా దొరికాడు. కాంట్రాక్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం వర్ధన్నపేట మండలం కడారి గూడె కు చెందిన మాజీ సర్పంచ్ సతీష్ ను ఏఈ కార్తీక్ డబ్బులు డిమాండ్ చేశాడు. వెంటనే బాధితుడు ఏసీపీని ఆశ్రయించాడు. హరిత కాకతీయ హెటల్ లో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు ఏఈ కార్తీక్.ఏసీబి అధికారులు జిల్లా పరిషత్ కార్యాలయంలో విచారణ చేపట్టారు..